ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

బుధవారం 10, జూన్ 2026 www.prajajyothinews.com పేజీలు :10

# వేగవంతంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి

## – జిల్లా కలెక్టర్, చిత్ర మిశ్రా



చొప్పదండి, జూన్ 9 (ప్రజా జ్యోతి): పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టర్ చొప్పదండి తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్, అడిషనల్ కలెక్టర్



# ధాన్యం అన్ లోడింగ్..

# వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**–సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను సందర్శించిన కలెక్టర్**

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -09 (ప్రజాజ్యోతి) ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్

# కరీంనగర్‌లో టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

## -భారీగా కల్తీ కారంపొడి,పసుపు పట్టివేత

కరీంనగర్ క్రైం, జూన్ 09, ప్రజాజ్యోతి: నగరంలోని శనివారం మార్కెట్ ప్రాంతంలో కల్తీ కారంపొడి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గౌరిశెట్టి రమేష్,సిద్ధంశెట్టి చక్రపాణికి చెందిన కిరాణా,సుగంధ ద్రవ్యాల దుకాణాల్లో సోదాలు చేపట్టగా భారీ మొత్తంలో కల్తీ అనుమానిత సుగంధ ద్రవ్యాల నిల్వలను గుర్తించమని తెలిపారు,వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించగా ఫుడ్ సేఫ్టీ అధికారులు అంకిత్ రెడ్డి,రోహిత్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ బృందం సమక్షంలో సుమారు 47 బస్తాల కారంపొడి (ప్రతి బస్తా 50 కిలోలు), 2 బస్తాల పసుపు,ఒక బస్తా ధనియాల పొడిని స్వాధీనం చేసుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



# సర్పంచ్లకు గౌరవ వేతనం మంజూరు

– ఐదు నెలల పది రోజుల కాలానికి రూ.1.07 కోట్లు విడుదల

– త్వరలోనే సర్పంచుల ఖాతాల్లో జమ




## పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వానిదే

-గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మభ్యపెట్టింది తప్ప ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు.

-ఏం పని చేయనోళ్లు. ప్రభుత్వం పై. తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

-ప్రభుత్వ విప్పు చింతకుంట



# పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

-గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో మభ్యపెట్టింది తప్ప ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు.

-ఏం పని చేయనోళ్లు. ప్రభుత్వం పై. తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

-ప్రభుత్వ విప్పు చింతకుంట

విజయరమణారావు విమర్శ.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 9 (ప్రజా జ్యోతి) పేదోడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని ప్రభుత్వ విప్పు చింతకుంట విజయరామరావు అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో. మంగళవారం రోజున కళ్యాణ్ లక్ష్మి .షాదీ ముబారక్. నూతన రేషన్ కార్డుల ను ఆయన మంగళవారం రోజున లబ్ధిదారులకు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . గత టీఆర్ఎస్ హయాంలో పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని మభ్యపెట్టిందే తప్ప . ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవు అని విమర్శించారు . అధికారంలో ఉండగా ఏం పని చేయని వాళ్ళు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ప్రజలు ఇది గమనించాలని సూచించారు . అనంతరం షాదీ ముబారక్. కళ్యాణ లక్ష్మి. నూతన రేషన్ కార్డులను ఆయన లబ్ధిదారులకు . అందజేశారు. ఈ కార్యక్రమం ముందు తహసిల్దార్ రాముడు విప్పును బొకేతో సత్కరించారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్య దర్శన్ రావు. మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. మాజీ జెడ్పిటిసి లంక సదయ్య . వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి . సింగిల్ విండో చైర్మన్ సదువు రామచంద్రారెడ్డి . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య. లతోపాటు వివిధ గ్రామాల సర్పంచులు. మాజీ ప్రజా ప్రతినిధులు. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్లకు గౌరవ వేతనం మంజూరు

– ఐదు నెలల పది రోజుల కాలానికి రూ.1.07 కోట్లు విడుదల

– త్వరలోనే సర్పంచుల ఖాతాల్లో జమ




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 9 (ప్రజాజ్యోతి): పెద్దపల్లి జిల్లాలో కొత్తగా ఎన్నికైన గ్రామ సర్పంచులకు ప్రభుత్వం గౌరవ వేతనం మంజూరు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా, జిల్లాలోని 262 మంది సర్పంచులకు మొత్తం రూ. 1,07,65,580 నిధులు విడుదలయ్యాయి. కొత్త పంచాయతీ పాలకవర్గాల ఎన్నికల అనంతరం బాధ్యతలు స్వీకరించిన సర్పంచులకు ఇది తొలి గౌరవ వేతనం కావడం విశేషం. గత ఏడాది డిసెంబర్‌లో పదవీ బాధ్యతలు చేపట్టిన సర్పంచులకు డిసెంబర్ నుంచి ఈ ఏడాది మే నెల వరకు ఐదు నెలల పది రోజుల కాలానికి గాను గౌరవ వేతనం చెల్లించనున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం నెలకు రూ. 6,500 చొప్పున లెక్కించి ఒక్కో సర్పంచుకు మొత్తం రూ. 34,666 అందనుంది. ఈ నిధులను సంబంధిత సర్పంచుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు గౌరవ వేతనాల చెల్లింపు విధానాన్ని అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఎంపీపీలు, జడ్పీటీసీలతో పాటు సర్పంచులకు కూడా గౌరవ వేతనం మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రారంభంలో ఎంపీపీలు, జడ్పీటీసీలకు నెలకు రూ. 10 వేల చొప్పున, సర్పంచులకు రూ. 5 వేల చొప్పున గౌరవ వేతనం అందించగా, 2021లో వాటిని పెంచింది. దీంతో ఎంపీపీలు, జడ్పీటీసీల గౌరవ వేతనం నెలకు రూ. 13 వేలకు, సర్పంచుల గౌరవ వేతనం రూ. 6,500కు పెరిగింది. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వారికి గౌరవ వేతనం అందించడం ద్వారా వారి సేవలకు గుర్తింపు లభిస్తున్నదని ప్రజాప్రతినిధులు పేర్కొంటున్నారు. తాజా నిధుల విడుదలతో జిల్లాలోని సర్పంచుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతోంది.

# జ్ఞాపకార్థం దివ్యాంగుల పాఠశాలకు బియ్యం, పండ్ల పంపిణీ

– గుడికందుల నరేష్ 11వ వర్థంతి సందర్భంగా సేవా కార్యక్రమం




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 9 ప్రజా జ్యోతి; పెద్దపల్లి పట్టణంలోని సాగర్ రోడ్డుకు చెందిన గుడికందుల నరేష్ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన తల్లిదండ్రులు గుడికందుల శ్రీనివాస్, గట్టమ్మ దంపతులు సామాజిక సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక స్ఫూర్తి మానసిక దివ్యాంగుల పాఠశాలలో 25 కిలోల బియ్యం, మామిడి పండ్లు, అరటిపండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ గుడికందుల నరేష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన తల్లిదండ్రులకు భగవంతుడు మానసిక ధైర్యం, గుండె నిబ్బరం ప్రసాదించాలని ఆకాంక్షించారు. కుమారుడి జ్ఞాపకార్థం గత 11 సంవత్సరాలుగా నిరంతరంగా బియ్యం, నిత్యావసర వస్తువులు, పండ్లు, కూరగాయలు అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజంలో సేవాభావాన్ని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. దివ్యాంగుల సంక్షేమానికి చేయూతనందిస్తూ వారి అవసరాలను గుర్తించి సహాయం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుడికందుల ఓదెమ్మ, గుడికందుల వెంకటేష్, సందీప్, సంతోష్, శ్రీవిజ్ఞ, అట్టె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, బంధుమిత్రులు గుడికందుల కుటుంబం చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

# ఎం ఆర్ పి ఏస్ కార్యకర్తలు సమావేశం



వేములవాడ, జూన్, 9: ప్రజాజ్యోతి వేములవాడ మండల కేంద్రంలో ఎంఆర్ పీ ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఇన్చార్జి పుట్ట రవి మాదిగ ముఖ్య అతిథిగా హాజర్ అయి నారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు మాదిగ విద్యార్థులు నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. అలాగే ఎం ఆర్ పి ఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం గణంగా నిర్వహించాలని అన్నారు. ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల పునర్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ నెల 20న ఎం ఆర్ పి ఎస్ వేములవాడ నూతన మండల కమిటీ నీ ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఎం ఆర్ పి ఎస్ వేములవాడ అర్బన్ రూరల్ మండలం కన్వీనర్ గా సామల్ల ప్రతాప్ , కో కన్వీనర్ గా గుడిసె అరుణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నాయకులు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ అవునూరి ప్రభాకర్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు కానాపురం లక్ష్మను మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ సదిమెల శోభారాణి మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ ధోబ్బల ఆనంద్ మాదిగ ఎంఆర్పిఎస్ సినియరు నాయకులు నేదురి బాబు మాదిగ నేదురి నారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి 9, 10 తేదీల్లో భారీ డ్రైవ్

– జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ – 09 ప్రజా జ్యోతి; తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో కతార్‌లో హోమ్‌కేర్ నర్సుల ఉద్యోగాల భర్తీకి ఈ నెల 9, 10 తేదీలలో భారీ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కతార్‌లోని ప్రతిష్ఠాత్మక ఆసుపత్రిలో హోమ్‌కేర్ నర్సుల నియామకం కోసం ఈ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, బి. ఎస్సీ (దీ.నా.) లేదా జి.ఎన్.ఎమ్ నర్సింగ్ పూర్తి చేసి, కనీసం రెండు సంవత్సరాల నర్సింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులు అర్హులని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 21 నుండి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎంపికైన వారు రోజుకు 12 గంటలు, వారానికి 6 రోజులు విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ఎంపికైన వారికి నెలకు 5,000 ఖతార్ రియాల్స్ (సుమారు ?1,14,000) వేతనంతో పాటు ఉచిత నివాసం, వైద్యం, రవాణా, వీసా, విమాన ప్రయాణ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. 2025 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో నమోదు చేసుకున్న నర్సులకు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, ?ఆసక్తి గల అభ్యర్థులు 9440052081 / 9440051763 / 9440052592 / 9440049645 నంబర్లలో సంప్రదించాలని, తమ సి.వి. లనT tomcomglobal@gmail.com కు పంపవలసిందిగా జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎల్వోసినీ మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ,జూన్,9:ప్రజాజ్యోతి** వేములవాడపట్టణంలో నిఎమ్మెల్యేక్యాంపుకార్యాలయంలోజగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన దేశవేని దివ్య కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 1 లక్ష 75 వేల రూపాయలు, ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ.



**కోనరావుపేట, జూన్.9(ప్రజా జ్యోతి)** అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ పెట్టుకున్న కొనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామానికి చెందిన కులేరు చిన్నయ్య,కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని తెలిపారు. అవసరమైన సమయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకై కృషిచేసిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,మరియు సహకరించిన ప్రజాప్రతినిధులకు లబ్ధిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల అధ్యక్షుడిగా ఎన్నికై మొదటిసారిగా గ్రామానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు సాసాల మల్ల రెడ్డి, అజీమ్ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లాల రామ్ రెడ్డి,గుమ్మడి అమూర్తయ్య, నంద్యాడపు సాగర్, నార్ల ప్రేమ్ చందు, లింగారెడ్డి, మాదాసు రాజు, జవాజి బాలయ్య, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– బాలికల రక్షణ కొరకు ఫిర్యాదుల బాక్సులను ఏర్పాటు చేశాం**

**– కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం**



**హుజురాబాద్, జూన్ 09, ప్రజా జ్యోతి :** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం అన్నారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక ఏసీపి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సైబర్ నేరాల బారిన పడ్డ వ్యక్తులు సుమారు గంట లోపు 1902 టోల్ ఫ్రీ ద్వారా ఫిర్యాదు చేస్తే అమౌంట్ ఫ్రీజ్ చేయడం జరుగుతుందని, ఆలస్యం చేస్తే డబ్బులను తిరిగి రావడం కష్టమని తెలిపారు. సిసిటిఎన్ఎస్ 2.0, ఈ సాక్ష్య యాప్ లలో జూన్ 15 లోపు నేరస్తులకు సంబంధించిన పూర్తి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన దొంగతనాన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంక్ లు, బంగారం దుకాణాలు, హోటలలో భద్రత చర్యలు కట్టుదిట్టం చేయాలని అన్నారు. అన్ని వ్యాపార సంస్థలు సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల తనిఖీలు, మాదక ద్రవ్యాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టాలని విషయాలను వివరించడం జరిగిందన్నారు. మాదకద్రవ్యాలను తీసుకునే వారిని టెస్ట్ కిట్ల ద్వారా పరీక్షించి ఒకవేళ మాదవద్రవ్యాలు తీసుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికల రక్షణ కోసం పాఠశాలల్లో ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలకు ఒక్క మహిళ పోలీస్ కానిస్టేబుల్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. హుజూరాబాద్ డివిజన్ పోలీసుల పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఏసీపి కార్యాలయ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ ఏసీపి వాసంశెట్టి మాధవి, సిఐలు కరుణాకర్, శ్రీనివాస్, రామకృష్ణ, వెంకట్, ఎస్ఐలు స్వాతి, తిరుపతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ప్రాథమిక పాఠశాలకు పూర్వప్రాథమిక పాఠశాల మంజూరు చేయాలి

**-- టీపీటీఎఫ్ వేములవాడ అర్బన్ అండ్ రూరల్ మండల శాఖల విజ్ఞప్తి**

**– వేములవాడ మండలంలోని ప్రతి అర్హా పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాల మంజూరు చేయాలి.**

**–టీపీటీఎఫ్, ప్రభుత్వపాఠశాలల్లోమౌలికవసతులు కల్పించాలని టీపీటీఎఫ్ వినతి**



**వేములవాడ,జూన్,9:ప్రజాజ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు కార్యక్రమంలో వేములవాడ అర్బన్, రూరల్ మండలాలకు ఒక్క పాఠశాల కూడా మంజూరు కాకపోవడం పట్ల టీపీటీఎఫ్ వేములవాడ మండల శాఖలు ఆందోళన వ్యక్తం చేశాయి. అవకాశం ఉన్న ప్రతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయాలని కోరుతూ మండల విద్యాధికారి ద్వారా ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య అందించాలంటే పూర్వ ప్రాథమిక విద్యను ప్రభుత్వ పాఠశాలల్లో విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల మరమ్మతులు, విద్యుత్ సదుపాయం తదితర మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బొజ్జ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్, జిల్లా కార్యదర్శి రామచంద్రం, రూరల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దూస సంతోష్, రవి, లక్ష్మీనారాయణ, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

# రేణుకా ఎల్లమ్మ బోనాలలో పాల్గొన్న సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్, జూన్ 9 (ప్రజాజ్యోతి )** కరీంనగర్ కార్పోరేషన్ పరిధిలోని దుర్శేడ్ లో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన రేణుకా ఎల్లమ్మ అమ్మవారి బోనాలలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్లమ్మ అమ్మవారి దర్శనం అనంతరం బోనాలలో పాల్గొన్న వారందరూ అమ్మవారి దివ్యాశిస్సులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేణుకా ఎల్లమ్మ అమ్మవారి దయతో రాబోయే వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సంతోషంగా ఉండాలని డ్యాంలు పూర్తి స్థాయిలో నీటితో కలకలలాడాలని అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకెళ్తున్న రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిని తిరుపతి,బుర్ర హరీష్ గౌడ్,పాలకుర్తి లక్ష్మణ్ గౌడ్,మురళి కృష్ణ,భూమయ్య గౌడ్,సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 13న బీజేపీ "స్వచ్ఛ పాఠశాల

**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో**
**బండిసంజయ్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం**
**11,12 తేదీల్లో బీజేపీ టిఫిన్ బైఠక్ లు**
**ఈనెల 16న విద్యార్థులను స్కూల్లో**
**చేర్పించాలంటూ ర్యాలీలు**
**వేలాది సైకిళ్ల పంపిణీకి కేంద్ర**
**మంత్రి బండి సంజయ్ శ్రీకారం**



కరీంనగర్ బ్యూరో, జూన్ 9( ప్రజాజ్యోతి ) కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. "స్వచ్ఛ పాఠశాల" పేరుతో తన పార్లమెంట్ నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజవర్గాల్లోని అన్ని గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ పరిశుభ్రం చేయాలని నిర్ణయించారు. "స్వచ్ఛ పాఠశాల" పేరుతో ఈనెల 13న ఆయా పాఠశాలలన్నింటినీ పరిశుభ్రం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్ లోని చైతన్యపురిలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జిల్లాల అధ్యక్షులు, మండలాధ్యక్షులతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమావేశమయ్యారు. మోదీ 12 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న నేపథ్యంలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. ఈనెల 15నుండి పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయా ప్రభుత్వ పాఠశాలన్నింటినీ పరిశుభ్రం చేసి సుందరంగా ముస్తాబు చేయాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా పార్లమెంట్ నియోజకవర్గంలో రేపు(10న) మండలాల వారీగా పార్టీ కార్యకర్తలంతా సమావేశమై ఒక్కో పాఠశాల వారీగా ఇంచార్జీలను నియమించాలని సూచించారు. ఈనెల 11, 12 తేదీల్లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో "టిఫిన్ బైఠక్" పేరుతో సమావేశం నిర్వహించాలని పిలుపునిచ్చారు. "ప్రతి స్కూల్ లోని ఎన్ని తరగతి గదులుంటాయో, ఒక్కో గదికి ఇద్దరు చొప్పున కార్యకర్తలను కేటాయించాలి. ఈనెల 13న అన్ని పాఠశాలల్లోని అన్ని తరగతి గదులను శుభ్రం చేయించాలి. అవసరమైతే చీపురు, క్లాత్ వంటి వస్తువులను తీసుకెళ్లాలి. క్లాస్ రూంలను శుభ్రం చేయడంతోపాటు ఆయా పాఠశాలలను సుందరంగా ముస్తాబు చేయాలి. స్కూల్ ను క్లీన్ చేయడం ద్వారా ఒక మంచి వాతావరణం కల్పించాలి. ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టా గ్రాం వంటి సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలి" అని కోరారు. దీంతోపాటు ఈనెల ప్రతి గ్రామంలో "మీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించండి" అనే నినాదంతో ఊరూవాడా ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు మోదీ గిఫ్ట్ పేరుతో ఉచితంగా బ్రాండెడ్ సైకిల్ ను అందజేయాలని నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు. "ఇదే విషయాన్ని ఊరూవాడా చెబుతూ ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదువుకునే ప్రతి ఒక్కరికి ఉచితంగా బ్రాండెడ్ సైకిల్ అందిస్తామని చెప్పండి. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి రికార్డు స్థాయిలో ఒకేసారి ఒకే టైంలో అన్ని ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేద్దాం. అవసరమైతే గిన్నిస్ బుక్ రికార్డుల్లో నమోదయ్యేలా కృషి చేద్దాం. తద్వారా ప్రజల్లోకి మంచి సందేశాన్ని పంపుతాం." అని పేర్కొన్నారు.

**రేపు మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు**

మరోవైపు 12 ఏళ్ల మోదీ పాలనను పురస్కరించుకుని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు ఉదయం కరీంనగర్ మహాశక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.



**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను విజయవంతం చేయండి జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య**



ఇల్లంతకుంట జూన్ 9(ప్రజాజ్యోతి)రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభల కరపత్రాన్నిమంగళవారం రోజు జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య ఆవిష్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ కార్మికులందరినీ సంఘటితం చేసి ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం వ్యవసాయ కార్మిక సంఘం పోరాడుతుందని అలాగే ఉపాధి కార్మికులు పని టైం లో రెండుసార్లు ఫోటో తీసే విధానాన్ని రద్దు చేయాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని రోజుకు కనీసం 600 రూపాయలు చెల్లించాలని భూమిలేని నిరుపేద వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వం కూలి బంధు పథకాన్ని ప్రవేశపెట్టాలని తదితర డిమాండ్లతో ఈ నెల 14వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభ జరుగుతుందని ఇట్టి జిల్లా మహాసభకు ప్రజలు తమ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అన్నల్ దాస్ గణేష్ కోవడం రమణ సావనపల్లి రాములు సామ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మందుబాబులకు వినూత్న శిక్ష

**రెండు రోజులు ట్రాఫిక్ పోలీసుల్లా విధులు**
**డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరిపై కోర్టు ఆదేశాలు**



పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 9 ప్రజా జ్యోతి;మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్లపై చెలరేగుతున్న మందుబాబులకు న్యాయస్థానం వినూత్న శిక్ష విధించింది. తాము చేసిన తప్పు వల్ల సమాజానికి కలిగే ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకునేలా ఇద్దరు డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని కోర్టు ఆదేశించింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీసులు ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో గొట్టె పవన్ కుమార్, గోసుకుల అశోక్ మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వారిని సోమవారం స్థానిక న్యాయస్థానంలో హాజరుపర్చగా, కేసును విచారించిన జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎన్. మంజుల ఇద్దరికీ రెండు రోజుల పాటు ట్రాఫిక్ విధులు నిర్వహించాలని తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, మద్యం మత్తులో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి అమాయకుల ప్రాణాలు బలయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. అలాంటి ఘటనలను అరికట్టేందుకు పోలీసులు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. "మద్యం మత్తులో స్టీరింగ్ పట్టితే... కోర్టు ముందు నిలబడాల్సిందే" అనే సందేశాన్ని ఈ తీర్పు మరోసారి స్పష్టం చేసిందని పోలీసులు పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడులు

**-భారీగా కల్తీ కారంపొడి,పసుపు పట్టివేత**



కరీంనగర్ క్రైం, జూన్ 09, ప్రజాజ్యోతి: నగరంలోని శనివారం మార్కెట్ ప్రాంతంలో కల్తీ కారంపొడి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కరీంనగర్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ ఏసీపీ వాసాల సతీష్ తెలిపిన వివరాల ప్రకారం గౌరిశెట్టి రమేష్,సిద్ధంశెట్టి చక్రపాణికి చెందిన కిరాణా,సుగంధ ద్రవ్యాల దుకాణాల్లో సోదాలు చేపట్టగా భారీ మొత్తంలో కల్తీ అనుమానిత సుగంధ ద్రవ్యాల నిల్వలను గుర్తించామని తెలిపారు,వెంటనే ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించగా ఫుడ్ సేఫ్టీ అధికారులు అంకిత్ రెడ్డి,రోహిత్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని తనిఖీలు నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ బృందం సమక్షంలో సుమారు 47 బస్తాల కారంపొడి (ప్రతి బస్తా 50 కిలోలు), 2 బస్తాల పసుపు,ఒక బస్తా ధనియాల పొడిని స్వాధీనం చేసుకుని ఫుడ్ సేఫ్టీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు సదరు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. ల్యాబ్ నివేదికలు వచ్చే వరకు మొత్తం స్టాక్‌ను సీజ్ చేయడంతో పాటు సుగంధ ద్రవ్యాల విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించినట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే కల్తీ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సైలు మామిడాల సురేందర్,శ్రీకాంత్,కానిస్టేబుల్ సాయిదీప్ తదితరులు పాల్గొన్నారు,

# బదిలీపై వెళ్తున్న అధికారులకు ఆత్మీయ సన్మానం



రామగిరి, జూన్ 09 (ప్రజాజ్యోతి): ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న ఇద్దరు అధికారులకు మంగళవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. జీఎం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఎం. రామ్మోహన్ ఆధ్వర్యంలో అధికారులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. నాణ్యత విభాగంలో డీజీఎంగా విధులు నిర్వహిస్తున్న బి.వి. సత్యనారాయణ ఆర్జీ-2 ఏరియా సేఫ్టీ ఆఫీసర్‌గా బదిలీ కాగా, పర్సనల్ విభాగంలో డిప్యూటీ పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న వి. సునీల్ ప్రసాద్ ఆర్జీ-2 ఏరియాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏరియా జనరల్ మేనేజర్లు, వివిధ విభాగాల అధిపతులు ఆయా అధికారులు తమ బాధ్యతలను విధేయతతో, అంకితభావంతో నిర్వహించారని కొనియాడారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అభివృద్ధికి వారు అందించిన సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. కొత్త బాధ్యతల్లోనూ అదే నిబద్ధతతో పనిచేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన బి.వి. సత్యనారాయణ, వి. సునీల్ ప్రసాద్‌లు అడ్రియాల ప్రాజెక్ట్‌లో పనిచేసిన కాలం తమకు మరవపురానిదని పేర్కొన్నారు. విధుల నిర్వహణలో సహకరించిన ఉన్నతాధికారులు, సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంస్థ అభివృద్ధికి తమవంతు కృషి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం-వోటూ జీఎం బండి సత్యనారాయణ, ఏరియా ఇంజినీర్ వి. దూప్ సింగ్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రవీణ్ వి. ఫాంటింగ్, జి. శంకర్, విభాగాధిపతులు రాజేంద్ర కుమార్, బి.టి. మురళీకృష్ణ, రాజారెడ్డి, ఉదయ్ భాస్కర్, బి. సుదర్శనం, సురేఖ, ఐలయ్య, రాజేశ్వరి, పాపయ్య, మేఘనతో పాటు వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన పోలీసులు.



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 9 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. తహసిల్దార్ కార్యాలయం ముందు. రహదారిపై. మంగళవారం రోజున పోలీసులు వాహనాలను తనిఖీలు చేపట్టారు. లైసెన్స్ లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంపతి. పోలీసు సిబ్బంది సుమన్ ఉన్నారు.

# శివ వైన్స్ నుండి సుభాష్‌నగర్ బైపాస్ వరకు త్వరలోనే తారు రోడ్డు నిర్మాణం

– పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం: చైర్మన్



వేములవాడ, జూన్.9: ప్రజాజ్యోతి వేములవాడ రాజన్న క్షేత్రమైన వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పట్టణ సుందరీకరణలో భాగంగా రహదారుల మరమ్మత్తు పనులకు శ్రీకారం చుట్టింది. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణంలోని ప్రధాన రహదారుల ఆధునీకరణపై మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా పట్టణంలోని శివ వైన్స్, విశాల షాపింగ్ మాల్ ముఖద్వారం నుంచి సుభాష్‌నగర్ రెండవ బైపాస్ రోడ్డు వరకు పూర్తిగా గుంతలమయంగా మారిన రహదారి పునరుద్ధరణ పనులను వేములవాడ పట్టణ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మంగళవారం పరిశీలించారు. స్థానిక మున్సిపల్ కమిషనర్, నాయకులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పనుల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, తక్షణమే గుంతలను పూడ్చివేసి ప్రజలకు సౌకర్యవంతమైన తాత్కాలిక రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆయన ఆదేశించారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఇదే రహదారిపై శాశ్వత ప్రాతిపదికన తారు రోడ్డు (బీటీ రోడ్డు) నిర్మాణ పనులను పూర్తి చేస్తామని చైర్మన్ వెల్లడించారు. స్థానిక ప్రజల రవాణా అవసరాలతో పాటు, రాజన్న దర్శనార్థం వచ్చే భక్తులు, వీఐపి దర్శనాలకు వచ్చే ప్రముఖులు అత్యధికంగా ఈ మార్గం గుండానే ప్రయాణిస్తారని, అందుకే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని తెలిపారు. మున్సిపల్ యంత్రాంగం, ప్రజాప్రతినిధుల సమన్వయంతో వేములవాడ పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని, సుందరీకరణ పనులకు ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు ప్రశ్నిస్తే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదు

**హరీష్‌రావుపై వ్యాఖ్యలను ఖండించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**ఆరు గ్యారంటీల హామీల అమలుపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలి**



పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 9 ప్రజా జ్యోతి: రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే ఉలిక్కిపడాల్సిన అవసరం లేదని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత తన్నీరు హరీష్‌రావు ఇటీవల పెద్దపల్లి పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల పక్షాన ప్రశ్నించగా, స్థానిక ఎమ్మెల్యే విజయరమణారావు అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో అనేక హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, ఆసరా పెన్షన్‌ను రూ.4 వేలకు పెంపు, రైతు భరోసా, రైతు బీమా వంటి హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు వెయ్యి రోజులకు చేరువవుతున్నా అమలు దిశగా పురోగతి కనిపించడం లేదన్నారు. రైతు బీమా ప్రీమియం చెల్లింపుల్లో జాప్యం కారణంగా మరణించిన రైతుల కుటుంబాలకు బీమా సాయం అందడం లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న విమర్శలు వాస్తవాలకు విరుద్ధమని పేర్కొన్నారు. రూ.80,500 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందని చెప్పడం హాస్యాస్పదమన్నారు. కాళేశ్వరం ద్వారా రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందడంతో పాటు ధాన్యం ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని తెలిపారు. 2014-15లో 68.17 లక్షల టన్నులుగా ఉన్న ధాన్యం ఉత్పత్తి 2023-24 నాటికి సుమారు 260 లక్షల టన్నులకు చేరిందని వివరించారు. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు ఎగనామం పెట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయని, సోలార్ పంపుసెట్ల పేరుతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో మహిళా సంఘాల ద్వారా గ్రామస్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మేలు చేశామని, ప్రస్తుతం ధాన్యం కొనుగోళ్లలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హరీష్‌రావు ఇరిగేషన్, వైద్య ఆరోగ్య, ఆర్థిక శాఖల మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేసిన దాసరి మనోహర్‌రెడ్డి, అలాంటి నాయకుడిపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు క్షమాపణ చెప్పాలని, లేకపోతే ప్రజలే తగిన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్, గర్రెపల్లి పీఏసీఎస్ చైర్మన్ సందీప్‌రావు, కాల్వశ్రీరాంపూర్ మాజీ జెడ్పీటీసీ వంగాల తిరుపతిరెడ్డి, ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్‌రావు, మున్సిపల్ కౌన్సిలర్ సుజాత రవీందర్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణయే లక్ష్యంగా వాహనాల తనిఖీలు

**– అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కట్టడికే జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు**

**– సిరిసిల్ల ఎల్లమ్మ సర్కిల్ వద్ద తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ 9 (ప్రజాజ్యోతి)**జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా మంగళవారం సాయంత్రం సిరిసిల్ల పట్టణంలోని ఎల్లమ్మ సర్కిల్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని క్షేత్రస్థాయిలో తనిఖీలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా విధుల్లో ఉన్న అధికారులకు, సిబ్బందికి అనుమానాస్పదంగా కనిపించే వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని,వాహనాల డాక్యుమెంట్లు పరిశీలించాలని సూచించారు. సరైన పత్రాలు లేని వాహనాలు, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెంబర్ ప్లేట్లు కలిగిన వాహనాలను సీజ్ చేయాలని,మైనర్లు వాహనాలు నడుపుతున్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. ట్రాఫిక్ నిబంధనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీటు బెల్ట్ వినియోగించాలని,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక శక్తులు, అనుమానిత వ్యక్తుల కట్టడి మరియు నేరాల నివారణ కోసమే జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలకు ప్రజలందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. ఎస్పీ వెంట ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.



# వేగవంతంగా సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్, చిత్ర మిశ్రా



**చొప్పదండి, జూన్ 9 (ప్రజా జ్యోతి):** పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ చొప్పదండి తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి (రెవెన్యూ) తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ సంయుక్తంగా సమీక్ష నిర్వహించారు. సంబంధిత ఫైళ్లను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీసీఎల్ఏ మార్గదర్శకాల మేరకు సాదాబైనామా దరఖాస్తులు, రికార్డులు, సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత కలిగిన వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రెవెన్యూ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుల పరిశీలన, ధ్రువీకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ, పెండింగ్ కేసులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు అనుకూలమైన, స్నేహపూర్వక వాతావరణంలో సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తుకు నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ డీ సూపరిండెంట్ మోబిన్, తహసీల్దార్ నవీన్ కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం అన్ లోడింగ్ వేగవంతం చేయాలి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**–సర్దాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను సందర్శించిన కలెక్టర్**





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -09 (ప్రజాజ్యోతి)** ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, హమాలీల సంఖ్యను పెంచి, అన్ లోడింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం అన్ లోడింగ్ చేస్తున్న తీరును అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. వాహనాల్లోని ధాన్యం హమాలీల సంఖ్యను మరింత పెంచి అన్ లోడింగ్ వేగవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని, అన్ లోడ్ అయిన వాహనాలను ధాన్యం లోడింగ్ కోసం ఇతర కేంద్రాలకు తరలించాలని సూచించారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని గోదాముల్లో ధాన్యం నిల్వ చేస్తున్న తీరు, గోదాముల సామర్థ్యం వివరాలను అధికారులను అడిగి ఆరా తీశారు. కొనుగోలు కేంద్రాల నుండి వాహనాలను జాప్యం చేయకుండా లోడింగ్ చేసి తరలించేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు .సందర్శనలో పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, సిరిసిల్ల, వేములవాడ తహసీల్దార్లు మహేష్, జయంత్ తదితరులు ఉన్నారు.

# నాచుపల్లిలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు

**కొడిమ్యాల,జూన్09,(ప్రజాజ్యోతి):** మండలం నాచుపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ఎల్లమ్మ బోనాల జాతర నిర్వహించారు. ఐదేళ్లకు ఒకసారి శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి సిద్దోగంలో భాగంగా ఎల్లమ్మ బోనాలు తీయడం గౌడ కులస్తుల ఆచారంగా భావిస్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, కొండగట్టు మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్, పల్లె రాంగోపాల్ గౌడ్, పల్లె రవి గౌడ్, కోల రవి గౌడ్, తాళ్ళపెల్లి విక్రమ్ గౌడ్, సాయినాథ్ గౌడ్, రంజిత్ గౌడ్, గవాస్కర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, గౌడ కులస్తులు పాల్గొన్నారు.



# ముస్తాబాద్ మండలంలోని పాఠశాలలకు నూతన పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభం



**ముస్తాబాద్, జూన్ 9 ( ప్రజా జ్యోతి ):** ముస్తాబాద్ మండలంలోని పలు ఉన్నత పాఠశాలలకు నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి తెలిపారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే రెండు రోజుల్లో పాఠ్య పుస్తకాల పంపిణీ పూర్తవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వం పాఠ్య పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులకు విద్యా సంవత్సరం మొదటి రోజు నుంచే పుస్తకాలు అందజేసే అవకాశం కలుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంఆర్సీ సిబ్బంది, సీఆర్పీలు పాల్గొని పాఠ్య పుస్తకాల సరఫరా ప్రక్రియను పర్యవేక్షించారు. ఇది పత్రికల్లో ప్రచురణకు అనువైన సంక్షిప్త వార్తా రూపం.

# దుబాయ్‌లో ప్రమాదం..నమిలికొండలో విషాదం

## కుటుంబ పోషకుడి మృతితో దిక్కుతోచని స్థితిలో మృతుడి కుటుంబం

## ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి





కొడిమ్యాల, జూన్ 09,(ప్రజాజ్యోతి): ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఓ కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం నమిలి కొండ గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన సయ్యద్ సలీం (51) మూడు నెలల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయ్‌కు వెళ్లాడు. అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. సలీం కుటుంబ పోషణ కోసం కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. మెరుగైన ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన ఆయన ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. మృతుడికి భార్య గోరిభి, కుమార్తె కరియ (17), కుమారులు షాదుల్లా (14), చిన్న కరీం (9) ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న సలీం మృతితో భార్యాభిడ్డల రోదనలు గ్రామస్తులను కలచివేస్తున్నాయి. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, దాతలు సహకరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆ కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది.

# మునిసిపల్,కోఆప్షన్,సభ్యుడు పుట్టినరోజు వేడుకలు

**పేదలకు అన్నదానంతోపాటు కేకు, వాటర్ బాటిల్స్ స్వీట్ల పంపిణీ**



**వేములవాడ,జూన్,9:ప్రజాజ్యోతి** మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1886 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రోజున మునిసిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు పీర్ మమ్మద్ పుట్టినరోజు సందర్భంగా లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు వాటర్ బాటిల్స్ కేకు మరియు స్వీట్ల పంపిణీ చేశారు పేదలకు ఒక్కపూట అన్నదానం చేయలను కునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. నేటి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ సగ్గు రాహుల్ పసుల శ్రీనివాస్ మఠం శివకుమార్ పీర్ మహమ్మద్ పులి రాంబాబు ముంజ ఉమేందర్ తదితరులు పాల్గొన్నారు

# ‘60 ఏళ్ల కల సాకారం..

## – 11 కేవీ విద్యుత్ లైన్ షిఫ్టింగ్ పనులకు శ్రీకారం





**జగిత్యాల రూరల్,జూన్9(ప్రజాజ్యోతి)** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామ ప్రజల ఆరు దశాబ్దాల చిరకాల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడ్డాయి. గ్రామంలో ఇండ్లపై నుంచి వెళ్తున్న 11 కేవీ విద్యుత్ లైన్‌ను తొలగించి ఇతర ప్రాంతానికి మళ్లించే పనులను రూ. 9 లక్షల నిధులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ లైన్ కారణంగా ఎదురవుతున్న ప్రమాదాల నుంచి ఉపశమనం లభిస్తుందని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, జిల్లా సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు బొలిశెట్టి గంగారెడ్డి, సర్పంచ్ కట్ట రాజేందర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అప్పుల భారం తాళలేక కౌలు రైతు బలవన్మరణం

## పంట దిగుబడి తగ్గడంతో మనస్తాపం

## కౌలు చేసిన పొలం వద్దే విషం సేవించి ఆత్మహత్య

**బుగ్గారం,జూన్09(ప్రజాజ్యోతి):** పంట దిగుబడి తగ్గడం, అప్పుల భారం పెరగడంతో మనస్తాపానికి గురైన ఓ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కౌలుకు సాగు చేసిన పొలం సమీపంలోనే ఆయన మృతదేహం లభించడం గ్రామంలో విషాదాన్ని నింపింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బుగ్గారం గ్రామానికి చెందిన మానాల పెద్ద దుబ్బయ్య (60) పలువురు రైతుల భూములను కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఇటీవల సాగు చేసిన వరి పంట ఆశించిన మేర దిగుబడి ఇవ్వకపోవడంతో పాటు పంటకు గిట్టుబాటు ధర కూడా లభించలేదు. దీంతో పెట్టుబడి ఖర్చులు, అప్పులు, భూ యజమానులకు చెల్లించాల్సిన కౌలు సొమ్ము ఎలా చెల్లించాలనే ఆందోళనలో ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్ని రోజులుగా తీవ్ర మనోవేదనతో ఉన్న దుబ్బయ్య సోమవారం మధ్యాహ్నం జగిత్యాలకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి బయలుదేరాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల వద్ద, పరిసర ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఆయన ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం బుగ్గారం శివారులోని చందయ్యపల్లి రహదారి సమీపంలో, ఆయన కౌలుకు సాగు చేసిన పొలం వద్ద విగతజీవిగా కనిపించాడు. సమాచారం అందుకున్న బుగ్గారం ఎస్సై జి. సతీష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుడి కుమారుడు మానాల లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు, వ్యవసాయ నష్టాలు, అప్పుల కారణంగా మనస్తాపానికి గురై గుర్తు తెలియని విష పదార్థం సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించి, అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది. దుబ్బయ్యకు భార్య, ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో వారి ఇంట విషాద ఛాయలు అలుముకున్నాయి. గ్రామస్తులు కూడా రైతు మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# పెద్దపల్లి జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతం

### 4.21 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

### రైతుల ఖాతాల్లో రూ.998 కోట్లకు పైగా చెల్లింపులు

### ... జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ వెల్లడి



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 9 ప్రజా జ్యోతి;**
యాసంగి 2025-26 సీజన్‌లో పెద్దపల్లి జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా కొనసాగుతోందని జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 4,21,366.53 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లాలో రవి పంట కాలంలో ధాన్యం సేకరణ పై ప్రజా జ్యోతి ప్రతినిధికి జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ మంగళవారం ప్రత్యేకంగా మాట్లాడారు. జిల్లాలో మొత్తం 334 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించగా, అన్ని కేంద్రాలు ప్రారంభించబడ్డాయని చెప్పారు. వీటిలో ఇప్పటివరకు 305 కేంద్రాలు కొనుగోళ్లు పూర్తి చేయగా, మరో 29 కేంద్రాల్లో కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 4,16,847.99 మెట్రిక్ టన్నుల సాధారణ రకం (కామన్), 4,518.54 మెట్రిక్ టన్నుల సన్న రకం (ఫైన్) ధాన్యం ఉన్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 4,21,135.01 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు తరలించగా, కేవలం 231.52 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉందని వివరించారు. జిల్లాలోని 56,742 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. కొనుగోలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియలో 96 శాతం ఎంట్రీలు పూర్తయ్యాయని, మిల్లులకు తరలింపు ప్రక్రియ 93 శాతం, రైతులకు చెల్లింపులు 93 శాతం మేర పూర్తయ్యాయని తెలిపారు. రైతులకు ఇప్పటివరకు రూ. 998.84 కోట్ల మేర చెల్లింపులు జరిగాయని, మిగిలిన చెల్లింపులను కూడా త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని వెల్లడించారు. జిల్లాలో ధాన్యం నిల్వలు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియలు సజావుగా కొనసాగుతున్నాయని, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, మిల్లర్లు, రవాణా సంస్థల సమన్వయంతో లక్ష్యాలను సాధిస్తున్నామని జిల్లా మేనేజర్ ముప్పిడి శ్రీకాంత్ తెలిపారు.